# నా ప్రేమ చాలు




అమ్మా శ్యామలా! తలుపు తియ్యమ్మా!

"వస్తున్నాను, నాన్నా"!

నేను వెళ్లి తలుపు వేసి, నాన్నగారి చేతుల్లోంచి సంచీ తీసుకుని, యింట్లోపెట్టి, కాళ్లు కడుక్కోడానికి చెంబుతో నీళ్లు, తాగడానికి కూజాలోని నీళ్లు ఒక గ్లాసుడు తెచ్చియిచ్చాను.

'నాన్నా, ఇంకా మార్చినెలే కదా! ఎండలు ఎలా మండి పోతున్నాయో, ఒక్కరూ ఇన్ని స్థంచులు మోసు కొచ్చారెందుకు, రేపుకొన్ని తేవలసింది. లేదా ఒక రిక్షా ఎక్కేనా రావలసింది, నాన్నా!'

"నువ్వు చెప్పావు బాగానేవుంది కాని బజారులో ధరలు గంటగంటకీ మారిపోతున్నాయి. ధరలు ఎక్కువ వడమే కనబడుతున్నాది కాని, తగ్గే సూచనలు ఎక్కడా కనబడ్డంలేదు. పేపర్లలో చదివి తగ్గుతాయని అనుకొన డమే. రిక్షా అంటావా, ఎండలకి అర్థరూపాయి పుచ్చు కునేచోట రూపాయడుగుతున్నారు. వాళ్లని అనడానికీ లేదు' అన్నారు.

నిజమే, మాది మధ్య తరగతి కుటుంబం, మా నాన్నగారు ప్రకాశరావుగారు పి.డబ్ల్యులో పెద్ద గుమ స్తానే. ఏదో పాతకాలం తాతలు నాటి చిన్న కొంప వుంది. మేం అయిదుగురం సంతానం. నేనే పెద్దదాన్ని. నా తరువాత రాఘవ బి.ఏ. చదువుతున్నాడు. తరువాతది రాధ ఇంటరు. మిగిలిన యిద్దరూ గణపతి, మంజు హైస్కూల్లో చదువుతున్నారు. మొదట్లో మా కుటు ంబం జరుగుబాటు బాగానే వుండేది. మానాన్నకి యింటా బయటాకూడా మంచిపేరే వుంది. నేను మెట్రికు ఫీలేషను ప్యాసయాక ప్రైవూర్లు పంపి, హాస్టల్లో వుంచి చదివించే శక్తి, ఆచారంలేక పోవడం చేత, నా చదువు అప్పటితో ఆగిపోయింది.

అప్పటి నుండి ప్రయత్నించగా ఆంధ్రప్రదేశ్‌లో వున్న మా దూరపు బంధువు ఒక సంబంధం చెప్పారు. వరుడు చంద్రశేఖర్ ఎమ్.ఏ. ప్యాసయి, కాలేజీలో కొత్తగా లెక్చరర్‌గా చేరాడని, సాంప్రదాయకమైన కుటు ంబం అనీ, తల్లీ తండ్రీ వున్నారని, చదువుకున్న పిల్ల కావాలి కాని కట్నం ముఖ్యం కాదనీ చెప్పడాన్ని, నాన్నా అమ్మా ఆ చంట వెళ్లి మాట్లాడి పెళ్లి చూపులకు రమ్మని కోరారు.

మరికొన్నాళ్లకు వాళ్లు వచ్చి నన్ను చూసుకుని నెల రోజుల్లో పెళ్లి ముహూర్తం పెట్టించి పెళ్లి చెయ్యమని కోరారు.

అవి దసరా రోజులు, సెలవల్లో అయితే, అందరికీ రావడానికి వీలుగా వుంటుందని ముహూర్తం పెట్టిం చారు. ఉద్యోగంలో వున్న ఊళ్లో అయితే చేతిలో మనుష్యులుంటారని, ఆంధ్రదేశానికి కాస్త దూరం అయినా వున్నచోటే వివాహం జయప్రదంగా జరిపిం చారు. నాన్నగారికి నేనంటే వల్లమాలిన అభిమానం, నన్ను విడవలేక విడవలేక అత్తవారింటికి పంపారు.

నాతత్వం సర్దుకుపోయే తత్వం. ఎవరికీ పోని తల పెట్టడంకాని, మనసులో కోపం వుంచుకుని మాట్లడడం మానేయడంకాని, మాట ప ట్టింపులు కాని లేకుండా, సాధ్యమైనంత వరకూ ఒకరికి ఉపకారం చెయ్యడం, లేకపోతే మాట్లాడక వూరుకోవడం— అదీ నాపద్ధతి, అందుచేత యింట్లోనూ, వీధిలోనూ కూడా మంచి పేరే వుండేది.

నేను మావారి ఉద్యోగం వూరు వెళ్లాను. వారు

తల్లిదండ్రుల, తాత, అమ్మమ్మల ముద్దుపట్టి. చిన్నప్పటి నుంచి ఆడింది ఆట, పాడింది పాటగా గడిచింది. చేతిలో డబ్బు పుష్కలంగా వుండడం చేత, మంచి అలవాట్లు అబ్బలేదు. ఉద్యోగరీత్యా, క్లబ్బులకి వెళ్లడం, పై అధికార్లను క్లబ్బులకు బార్లకు తీసుకెళ్లడంలాంటివి బాగా అలవడ్డాయి. ఆయన నడవడిక నాకు చాలా ఆశ్చర్యం, అసహ్యం కలిగించాయి. తల్లిదండ్రులు మంద లించక! వాడి ఉద్యోగం అలాంటిది. తిరగక మగాడు, తిరిగి ఆడది చెడుతారని' తెలీదా! అనేవారు.

నేను నాశక్తి వంచన లేకుండా కాస్త మంచి మార్గం లోకి తెద్దామని ప్రయత్నించే దాన్ని, కోపం నటించి మాట్లాడ్డం మానేసే దాన్ని. దానివల్ల పరిస్థితులు మరికొంచెం చెడ్డాయి.

'ఏమండీ! ఒక్క సినీమాకి నన్ను తీసుకెళ్లరూ' అని అడిగితే, మీలాంటి వాళ్లు సినీమాలు చూసి చెడి పోతారు. ఇంట్లో పుస్తకాలు వున్నాయి, చదువుకో, ఇరుగమ్మ, పొరుగమ్మతో కబుర్లు చెప్పు అనేవారు.

పోనీ, మహిళా మండలిలో చేరతానంటే, "అన్నా, ఛీ ఛీ, పాడు సమాజాలు, అక్కడ భర్తల ఉద్యోగాలు చీరెలు, నగలు గురించేగా మాట్లాడేది. అవి నీకు వొద్దు", అని కొట్టి పారేసేవారు.

మా నాన్నగారు తరుచూ "ఎలా ఉన్నావు, ఏమిటి చేస్తున్నావు రోజంతా, సమాజంలో చేరి సాంఘిక కార్యక్రమాలు చేపట్టావా?" అంటూ రాస్తూ వుండేవారు.

అవి చూసి నాకేడుపు వచ్చేది. నాన్న మనసు. నొప్పించడం ఇష్టంలేక యిటూ అటూ కాకుండా రాస్తూ ఉండేదాన్ని జవాబులు.

రాత్రిళ్లు యింటికి రావడం మానేడం, వచ్చినవాడు కొట్టడం, తిట్టడం చేస్తూ వుండేవారు. మాఅత్తగారితో యీ విషయం చెబితే, ఆవిడే నన్నుకోప్పడి, కొడుకుని వెనకేసుకొచ్చేవారు.

అవి క్రిస్మస్ పుష్కరాల రోజులు. మా కుటుంబం అందరం స్నానాలకి వెళ్లాం. మా దుర దృష్టం కొద్దీ, ఆ రద్దీలో కాలు జారి నీళ్లలో మా అత్తగారు పడిపోయారు. ఆవిడని రక్షించడానికని వెళ్లిన మామగారూ మరి కనబడ లేదు. వారిద్దరి కోసం చాలా వెతికించేం. ఫలితం లేకపోయింది. తల్లిదండ్రుల నిద్దరినీ ఒక్కమాటే కోల్పోడంనుంచి, ఆయన ఆ షాకు నుంచి తేరుకోలేక పోయారు. టెలిగ్రాములందుకుని ఢిల్లీనుంచి బావ గారు, కలకత్తానుంచి వదినగారు వచ్చి సంగతి విని చాలా విచారించారు. కర్మలు ఘనంగా జరిపించారు. మళ్లీ వచ్చి ఒక నెల రోజులుండి వ్యవహారాలన్నీ చూస్తా నన్నారు బావగారు. వారిద్దరూ వెళ్లిపోయారు కాని ఆరు నెలలైనా వారు తిరిగి చూడలేదు. ఇన్నాళ్లూ తెలియలేదు కాని, మామగారు పోవడంతో యిల్లు గడవడం కష్టం అయింది. ఆయన జీతం ఎప్పుడూ యింటికి యివ్వడం ఎప్పుడూ అలవాటు లేదు. అంతా క్లబ్బులకీ, స్నేహితులకే.

మామగారిపేర వున్న ఆస్తి ముట్టకోడానికి వీలు లేదుకదా! ఇల్లు గడవడమే కష్టం అయింది. మా వారు మంచం పట్టేశారు. తరుచూ సెలవలు పెట్టి ఉద్యోగం సరిగ్గా చెయ్యక తప్పులు కూడా చేస్తూ వుండేవారట. మా నాన్నగారికి చాలా రోజుల వరకూ తెలియనివ్వలేదు. నేను చేసింది మంచి పనోకాదో నాకు తెలీదు. నాదగ్గిర వున్న నగలు, సొమ్ము ఖర్చు పెట్టి వారికి వైద్యం చేయించాను. ఇరుగు పొరుగు వారు చాలా సాయం చేసేవారు.

మా నాన్నగారు రెండు మాట్లు వచ్చి మమ్మల్ని పరామర్శించి వెళ్లారు. తల్లీతండ్రీ హఠాత్తుగా చనిపోవడం నుంచే మావారు బెంగపెట్టుకుని మంచం ఎక్కారని ఆయన అభిప్రాయ పడ్డారు.

మా భావగారికి ఉత్తరాలు రాయగా రాయగా వచ్చి వ్యవహారాలు చక్కపరుద్దామని, ఆస్తిపాస్తులు చూద్దా మనుకుని అన్నీ తీశారు. తీరా చూస్తే. ఆస్తి అంతా అప్పులకిందే వుంది. "ఎలాగయ్యాయి యిన్ని అప్పులు, నాన్నకి ఫించెను వచ్చేది, వుండడానికి యిల్లు వుంది, సగం భాగం అద్దెకిచ్చారు కదా, ఆ అద్దెలు వున్నాయి, ఏమిటి సంగతి" అని గద్దించారు.

"అన్నయ్యా! నన్ను కోప్పడకు, నేను నాజీతం యింట్లో యియ్యకుండా చెడు తిరుగుళ్లు తిరిగి ఖర్చు చేశానుకాని పైసా అప్పుచెయ్యలేదు, మన నాన్నగారికి, తాతగారికి చాలా చెడ్డ అలవాట్లు వుండేవిట. అన్నీ నాన్నగారు, తాతగారూ చేసినవే. కాగితాలు చూడు. అమ్మకూడా మంచిదా మనిషే. మనకి ఆస్తి వద్దు. మన ఉద్యోగాలు మనకి వున్నాయి. అంతా నువ్వుండగానే అమ్మేసి అప్పులు తీర్చే" అన్నారు.

బావగారు మొదట తటపటాయించేరు కాని మరో మార్గంలేక, సెలవు పొడిగించి, తెలిసిన వారి ద్వారా బేరాలు సాగించారు. ఎలాగో కొంత నష్టం మీద, అవస రాన్ని బట్టి కొంత చౌకగా యిచ్చేగా ఒక పదివేలు మిగిలాయి. అత్తగారి పేరుమీదుగా పసుపుకుంకం క్రింద 3 వేలు వొదినగారికి పంపించి మిగిలినది అన్నదమ్ము లిద్దరూ పంచుకున్నారు. బావగారు ఆ రాత్రే ఢిల్లీ వెళ్ళిపోయారు.

మా స్నేహితురాలి సాయంతో మరో చిన్నయింటికి వెళ్లి మా వారికి వైద్యం చేయించాను కాని, నాకు అదృష్టం లేదు. ఆ రోజే అనుకోకుండా మా వదినగారు వచ్చారు. ఆమె చాలా మంచిది. నాకు కొండంత ధైర్యం చెప్పి, "యిక్కడ నువ్వు ఒక్కదానివీ వుండకు. మీ నాన్నగారు పెద్దవారౌతున్నారు. మీకు అమ్మ లేనే లేదు. మీ చెల్లెళ్లని, తమ్ముళ్ళని మంచి వాళ్లుగా తయారు చేసి, వాళ్లకి అండగా వుండమని, ఏ చిన్న ఉద్యోగమో అక్కడే చూసుకోమని అన్నారు.

నాన్నగారికి మోహం ఎలా చూపించడం. ముందుగా యిక్కడి పరిస్థితులు ఏవీ ఆయనకి రాయ లేదని అన్నాను. నీ కెందుకు నేను వచ్చి దిగబెట్టి ఆయనతో మాట్లాడుతానంది.

ఆమె సలహా ప్రకారం చేస్తున్న చిన్న ఉద్యోగానికి రాజీనామా యిచ్చి కొంత కర్ర సామగ్రి అక్కడే అమ్మేసి ఆమెతో కలిసి మా నాన్నగారి వద్దకు వెళ్లాను.

నాన్నగారు నన్ను చూసి చాలా విచారించారు. మా వదినగారు ఆయనకి ధైర్యం చెప్పి, నాభవిష్యత్తుకి మంచి బాట ఎలా వెయ్యాలో చెప్పి, ఉత్తరాలు రాస్తూ వుండమని చెప్పి వెళ్లారు. వదినగారే, వాళ్ల పెద్దన్నగారికి నా విషయం రాస్తూ వాళ్లనాన్నగారి దగ్గర దిగబెడు తున్నానని రాసినా ఆయన జవాబే ఇవ్వలేదు. ఆయన మీద పడతానేమోనని భయం కాబోలు.

కొన్ని నెలలు యింటి పట్టునే వుండి, యిల్లు చక్కదిద్దాను, కాని కూర్చుని తింటే కొండలే కరిగి పోతాయి. అందుకని పనికి ప్రయత్నించాను. కాని నా చదువుకి మంచి ఉద్యోగాలెలా వస్తాయి? అందుకని యింటిపట్టునేవుండి, యింటి వెనుక వున్న పెద్ద పెరడును బాగు చేయించి, చిన్న పిల్లలకి 3,4 సంవత్స రాల పిల్లలకి కృషి ఆరంభించాను. ముగ్గురు ఆయాలని, ముగ్గురు మాస్టర్లని వేసుకున్నాను. అందరికీ కాన్వెంటు లలో సీట్లు రావు కదా!

ప్రతీ వారికి యింగ్లీషు చదువు మీద మోజు. ఆ తరువాత పై చదువులు ఏ భాషలో చదివినా, మొదట నాలుగు ఇంగ్లీషు పద్యాలూ, 'మమ్మీ, డాడీ', థాంక్యూ,

## ఒకరిలో ఇద్దరు

వెండి పోగుల తలకట్టుతో
వెలుగు పోచల మడికట్టుతో
సెలవి వార చిరునవ్వుతో
స్నేహ మొలికించె చూడ్కితో

ఒక్కరితే ఇద్దరిలా
తోస్తుంది ఆమె

'కాత్యాయని'లా కనిపిస్తుంది
ఇంట్లో చూస్తే
'మైత్రేయి' అనిపిస్తుంది
ఇవతలికొస్తే

తన పురుషుడేమో
దానికి తగ్గట్టు
ఆ యాజ్ఞవల్క్య ఋషి
అభినవ రూపము

ఒక్కరినే ఇద్దరిలా
చూస్తుంది ఆమె

ఒక కంటికి- ఆయన- అల్లారు
ముద్దైన అబ్బాయి
-ఒక కంటికి-ఆచార్య
ఆర్ద్ర భాయి.

—బా.న.

గుడ్ మార్నింగ్ లాంటి మాటలు పిల్లలు అంటూ వుంటే తల్లిద. దులకి ఆనందం. మా పిల్లలు యింగ్లీషు పద్యా అవీ చదవగల రండోయ్. ఏదీ; యింకా మూడో ఏడేనా, ఎన్ని పద్యాలు వచ్చు అను కున్నారు. అని స్నేహితులతో చెప్పుకోడం కొందరికి సరదా.

ఈ అవకాశం తీసుకుని, యీ స్కూలును నా పర్యవేక్షణ కింద నడిపాను. నేను చాలా తక్కువ జీతం పుచ్చుకునేదాన్ని పిల్లల దగ్గిర. నేను దీనిని వ్యాపార సంస్థగా వుంచకుండా మంచి క్రమ శిక్షణలో పెరిగే భావి పౌరులుగా తీర్చి దిద్దాలనేదే నా తపన. చిన్న పిల్లదిగా వున్నప్పుడు మా వారికి క్రమ శిక్షణ లేక పోబట్టేగా యిలాంటి యిబ్బందులు నాకు వచ్చాయి. అలా కాకుండా పిల్లలని తీర్చిదిద్దాలనేదే నా ఆశయం.

మా తమ్ముళ్లిద్దరూ బి.ఏ. ప్యాసయ్యాక యీ రాష్ట్రంలో ఎందుకు? ఆంధ్రలోకి వెళ్ళి అక్కడ పై చదువులు చదువుతామన్నారు. కాని నేనందుకొప్పుకో లేదు. కారణం, వున్న ఊరిలో మన పలుకు బడితో సీట్లు సంపాదించడం సులభం. ఆ రాష్ట్రాలలో పోటీ, వర్గపోటీలతోనూ, డొనేషనులతోనూ మనకి సీట్లు రాక పోవచ్చు. అదీకాక ఉద్యోగాలకి ఆంధ్ర రాష్ట్రంలో పోటీ ఎక్కువ. ఇక్కడ మనం మైనారటీలం కనుక ఇక్కడే పుట్టిన దగ్గర నుంచి వున్నాం కనుక వుద్యోగాలు రావడానికి అవకాశాలు వుంటాయి. ఒకప్పుడు మనం ఆ

## ఉత్తమ ఉపాధ్యాయుడు ఆకుండి నారాయణ మూర్తి



విజయనగరం జిల్లాలోగల మక్కువ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ ఆకుండి నారాయణ మూర్తికి 1984వ సంవత్సరపు ప్రొఫెసర్ డి.సి.శర్మ స్మారక ఉత్తమ ఉపాధ్యాయ జాతీయ అవార్డు లభించింది.

శ్రీ ఆకుండి నారాయణమూర్తి ఉపాధ్యాయులే కాక— లబ్ధ ప్రతిష్ఠులైన తెలుగు రచయితలలో ఒకరు. 1979లో విజయవాడలో నవభారతి సాహిత్యవేదిక వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథా రచయితల సమ్మేళనంలో ఓ ఉత్తమ కథా రచయితగా సన్మానింప బడిన కథా రచయితలలో శ్రీ నారాయణమూర్తి గారొకరు. 1978లో శ్రీ నారాయణ మూర్తి గారికి శ్రీకాకుళం జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.

రాష్ట్రంలోని వారమే. కాని భాషా రాష్ట్రాలు ఏర్పడినపుడు మనం యీ రాష్ట్రంలోకి వచ్చాం. అలాగని మనం ప్రవాసాంధ్రులం ఎలా అవుతాం. మనం తక్కువ మందిమి వున్నాం కనుక యిక్కడ గౌరవంగా జరుగుతోంది. ఏవో చిన్న చిన్న మనస్పర్థలు మనలో మనకి వచ్చినా ఐక మత్యంతో సమాజాలు, సంఘాలు స్థాపించి వాటిని సక్రమంగా నడుప గలుగుతున్నాం. మీకు తెలుసునో లేదో బరంపురంలోని ఆంధ్ర మహిళా సమాజం, ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజాలు స్వర్ణోత్సవాలు, ప్లాటినమ్ ఉత్సవాలు జరుపుకున్నాయి. జరుపుకోడానికి సిద్ధంగా వున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో ఒక్కటి మాపేండు సక్రమంగా యిన్ని సంవత్సరాలు నిర్వరా

RADEUS/BB/L/2-85

# మరువలేని ఆ మధుర మొదటి పయనం

పట్టాలపై పరుగులు తీస్తున్న రైలులో పట్టలేని ఆ ఆనందం, కుతూహలం. మొదటిమారుగా నాన్న కొనిపెట్టిన లిమ్కా తాజాదనం. ప్రయాణ సమయంలో సూక్ష్మక్రిములులేని లిమ్కా సురక్షిత పానీయం అని నాన్న చెప్పిన ఆ మాటలోని సత్యం.

ప్రయాణంలో ప్రతిమారూ లిమ్కా త్రాగినపుడు వస్తుంది కదూ జ్ఞాపకం?

లిమ్కా! నిమ్మ రుచి సదా ఆనందపు అనుభూతి!

లిమ్కా

నిమ్మకాయ నీరులా మజా నిచ్చగల పానీయం

చల్ల-చల్లగా ఇవ్వండి

ARTIFICIALLY FLAVOURED CONTAINS NO FRUIT JUICE OR FRUIT PULP.

మంగా నడుస్తున్న సంస్థని? ఇక్కడికి వచ్చినంత మంచి సాహితీపరులు, విద్వాంసులు, ఎక్కడికీ వచ్చి వుండరు. సాహితీ వేత్తలను పిలిచి తరుచుగా సాహిత్య సభలు జరుపుకుంటున్నాయి. ఆంధ్రలో ఒకరిని పిలిస్తే ఒకరికి కోపం. ముందో వెనుకో మనకీ తెలుగు సినిమాలు వస్తున్నాయి. కాలేజీలలో తెలుగు చెబుతున్నారు. మనం సెలవల్లో ఆంధ్ర వెళుతున్నాం అక్కడి వారితో సంబంధ బాంధవ్యాలు పెట్టుకున్నాం. ఆస్థులు సంపాదిస్తున్నాం. ఏ విధంగా చూసినా మనకిలోటు లేనపుడు వున్న వూరు విడిచి పెళ్లిపోడం నాకు నచ్చలేదు. మీరూ ఆలోచించండి'' అన్నాను.

నా మాటలలోని నిజానిజాలు గ్రహించి తన ప్రయాణపు ఆలోచన మానుకుని యిక్కడే వుండడానికి తమ్ముడు నిశ్చయించుకున్నాడు.

నేను నాశక్తి మేరకు, చిన్నపిల్లలకు చదువు గుదిబండలా వుండకుండా, ఆట పాటలతోనే విద్య నేర్పాలని, యింటి దగ్గిర పిల్లల చదువు, హోమ్ వర్కు తల్లిదండ్రులకు సమస్యగా వుండకుండా చూస్తూ నా చిన్న బడిని నడుపుతున్నాను.

నా చెల్లెళ్లు మాత్రం నా మాటలకు విలువ నివ్వకుండా, సినిమాల ప్రభావం వల్లనైతేనేమి, తోటి స్నేహితులను అనుకరించి వేషభాషలలో మార్పు తెచ్చుకున్నారు. వారి అలంకరణకు వారి దుస్తులకు చాలా సొమ్ము ఖర్చు అయిపోతోంది. మన సాంప్రదాయాన్ని బట్టి, అలవాట్లను బట్టి దుస్తులు ధరించాలికాని, ఒకరిని అనుకరిస్తే అది సహజంగా వుండదు. మన దుస్తులు, అవీ మొగ పిల్లలు అల్లరి చేయుటకు, వెక్కిరించుటకు తావివ్వకూడదు. మన చీరల్లో వుండే నిండుతనం దుస్తుల్లోనూ వుండదు. తెలుగుతనం, మన దుస్తుల్లోనూ, సాంప్రదాయాలలోనూ చూపించి నలుగురిలో తలెత్తుకు తిరిగేటట్టు వుండాలి అని నేనెంత చెప్పినా, పెద్దవారు అనుభవంతో చెపుతారని అనుకుని ఆలోచించి మంచి చెడ్డలను బేరీజు వేసుకోవాలి. అలా చేస్తే మన పిల్లలు యింత బరితెగరేమో! మొగవారి వల్ల మోసపోరేమో. చదువుకుంటూ నలుగురిలో తిరిగే పిల్లలు అందరిలాగా దుస్తులు వేసుకోకపోతే వారు చిన్న బుచ్చుకుంటారని ముందుగా తల్లిదండ్రులే, శక్తికి మించిన ఖర్చుచేసి వారికి దుస్తులు కొనిపెట్టి అవి వేసుకున్నాక మా పిల్లలెంత బాగున్నారో అని ముందాలోచన లేక వీళ్ళే మురిసిపోతున్నారు.

ఈ విషయాలన్నింటినీ, అనుకరణవల్ల వచ్చే కొన్ని నష్టాలనీ, మొగవారితో స్నేహం చేసినా, హద్దు మీరకుండా వుండమని మా చెల్లెళ్లకి నేను బోధపరచి చెప్పేదాన్ని.

మా చెల్లెళ్లు రాధ మంజు వారి హద్దుల్లో వారు వున్నారు వారి స్నేహితురాలు శోభ చాలా గర్విష్ఠి. నన్నెవరేం చెయ్యగలరనే ధీమా కలది. ఆమెకి కూడా మొగ స్నేహితులున్నారు. రాధ ఆ అమ్మాయికి హద్దు మీరవద్దని అనునయిస్తూ వుండేది. కానీ ఆ అమ్మాయి కాలు జారింది. ఫలితం తల్లిదండ్రులకు భయపడి చెప్పలేక ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో వుందని తెలిసి, రాధ యీ విషయాలన్నీ నాతో చెప్పింది. నేను ఒకమ్మాయి జీవితానైనా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో ఆ అమ్మాయిని మా యింటికి పిలిచి భయంలేదని చెప్పి, బతిమాలి బామాలి, బుజ్జగించి అసలు సంగతి ఆ అమ్మాయి నోటంట విన్నాను. ఆ అమ్మాయిని వలలో వేసుకుని ఎన్నో ఆశలు చూపించిన వెంకట్రావు మా పొరుగింట్లో వున్న చిన్న స్కూలు మేస్టరు. ఇంకా వివాహం కాలేదు - అబ్బాయికి తల్లిదండ్రులు లేరు. వున్న ఒక అక్కా, నాకు ధైర్యం చెప్పి నాకాళ్ల మీద నిలబడే శక్తినిచ్చిన మా వదిన గారి స్నేహితురాలే. అందుచేత వెంటనే మా వదినగారికి విపులంగా సంగతంతా రాసి, వెంకట్రావు అక్కగారితో మాట్లాడమని రాశాను. వదిన అక్కగారితో మాట్లాడింది. ఆమె తమ్ముని చర్యను సహించలేక వెంటనే వచ్చి తమ్మునితో మాట్లాడింది. కాని వెంకట్రావు తన జీతం యిద్దరూ హాయిగా బతకడానికి చాలదని ఒక మాటు, అన్యశాఖ అని ఒక మాట ఎన్నో అడ్డంకులు చెప్పి, ఆ అమ్మాయిని వివాహం చేసుకోడానికి మొదట నిరాకరించాడు. కాని అక్కగారి ప్రోద్బలం వల్లనూ, ఆ అమ్మాయి చదువు పూర్తిఅయి వుద్యోగం సంపాదించుకునే వరకు ఆర్థికంగా సహాయం చేస్తానని చెప్పి ఒప్పించింది.

వెంటనే శోభ తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారమ్మాయిని తన తమ్మునికిమ్మని కోరింది. కాని సంగతి తెలియక వారు నిరాకరించారు. కాని అసలు సంగతి — వారిద్దరూ స్నేహితులుగా వుండి తొందర పడ్డారని, ఫలితంగా తప్పెవరిదైనా అమ్మాయి నష్ట పోయిందని, అబ్బాయి మొదట తప్పు ఒప్పుకోక పోయినా, చివరికి వివాహానికి సుముఖంగా వున్నాడని చెప్పాము. వారు అబ్బాయి బీదవాడని, వారి అంతస్తుకు తగదని నిరాకరించినా, తను వారి ఆర్థిక స్థితి బాగుపడే టట్టు చేస్తానని, పెళ్లి జరగక పోతే నలుగురిలో నగుపాలు అయ్యేది వారమ్మాయే అని, ఆ అమ్మాయి ఏ అఘాయిత్యం చేసినా వారికే నష్టం అని చెప్పి, ఒప్పించి వెంటనే రిజిష్టారాఫీసులో వివాహం జరిపించాం.

*** ***

కొన్ని నెలలకి ఆ అమ్మాయికి పండంటి కొడుకు పుట్టాడు. ఆ అమ్మాయి తండ్రి పేరే రఘునాథరావని పెట్టారు. 'ముందొచ్చిన చెవుల కన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు' ఈ చిన్నారి తాతా అమ్మమ్మ లని లొంగదీశాడు. శోభ చదువు పూర్తిచేసిన తరువాత నా బడిలోనే ఉద్యోగం యిచ్చాను. మా అందరి ప్రోత్సాహం వల్ల వెంకట్రావు ప్రైవేటుగా పై చదువులు చదివి గవర్నమెంటులో మంచి వుద్యోగం సంపాదించాడు. శోభ వెంటనే వుద్యోగం మానేసి యిల్లు చక్కదిద్దుకుంటూ యింటిలోనూ పైన కూడా మంచి గృహిణిగా పేరు తెచ్చుకుంది. ఈ సంఘటన తరువాత శోభ యొక్క అహంకారం, గర్వం పూర్తిగా పోయాయి. మా మంచితనం యిప్పుడు గ్రహించి, మా వల్లే తన జీవితం చక్కబడిందని తెలుసుకుని మాతోపాటే సంఘసేవ చేస్తూ, అమాయికులైన పిల్లలు తప్పుదారిలో పడకుండా వారికి స్నేహధర్మాన్ని బోధపరచి తప్పుత్రోవ పట్టకుండా చూడడం మాతో పాటే చేస్తూంది.

మా కుటుంబం, మాసేవ, ఆదర్శబడి అన్ని పత్రికలలో చదివి, యిలాంటి భావాలే కల కొందరబ్బాయిలు ముందుకు వచ్చి మా చెల్లెళ్ల నిద్దరినీ చెరొకరూ వివాహం చేసుకున్నారు.

మాపెద్ద తమ్ముడు కూడా మంచి వుద్యోగంలో వుండి, తనకి తగిన అమ్మాయిని ఎన్నుకుని వివాహం చేసుకున్నాడు. నా చిన్నతమ్ముడు కూడా పెద్ద యింజనీరయి, తను ప్రేమించిన అమ్మాయినే వివాహమాడి పై దేశాలకి వెళ్లాడు.

ఇప్పుడు నాకు చాలా హాయిగా వుంది. నా జీవితం నిరర్థకం కాకుండా, కొందరి జీవితాలనైనా తీర్చి దిద్దగలిగాను. దీనికి మా వదిన గారికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి.

నాకీ తృప్తి చాలు.

*

## రామనాథం

స్వేద బిందువుల
ముత్యాల హారం
దోచుకుంటున్నాడు
దొంగ! దొంగ!—
ఎవడురా నువ్వు
ఎక్కువ వాగుతున్నావ్.

నేను విన్నాను
నేను చూశాను
అది పాపం,
వాడి సొమ్ము
వాడి హక్కు

అయితే వీడి
నోరు నొక్కు
చప్పుడు చెయ్యని గుండు
నాథుడు పోయిన రామదండు.

—రఘు